

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,24 ఏప్రిల్ 2025 8


## అకాడమ్మీలు..

# అక్రమాలు




- కోచింగ్ పేరుతో చీటింగ్...!
- అడ్మిషన్లు ఎక్కడో... పిల్లలు కోచింగ్ సెంటర్లలో
- రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో వసూళ్ళు
- కాలేజీలు, అకాడమీల మిలాఖత్
- ప్రభుత్వానికి జిఎస్టీ సొమ్ములకు ఎగనామం
- జోరుగా తల్లిదండ్రుల బలహీనతలతో వ్యాపారం
- డమ్మీ నాయకుల అండదండలతో మాయ
- జిల్లా యంత్రాంగం చోద్యం



ఆ విద్యాసంస్థలకు ఇంటర్ బోర్డు అనుమతులు ఉండవు... కానీ నగర కూడళ్ళలో ఫ్లెక్సీలు తళతళలాడుతుంటాయి. భారీగా జిల్లాలలోని అన్ని నగరాలు, పురపాలక సంస్థలు, గ్రామాలలో ప్రచారం చేస్తారు. విద్యార్ధులు కిటకిట లాడుతుంటారు. వారి నుంచి లక్షలకు లక్షలు ఫీజు గుంజుతుంటారు. కానీ రికార్డుల్లో ఆ పిల్లలు ఉండరు. వారందరూ మరో కాలేజీలో చదువుతున్నట్లు అక్కడి రికార్డుల్లో పేర్లు నమోదు అవుతాయి. అక్కడ ఏరోజు కాలేజీకి వెళ్ళకున్న హాజరు వేస్తూంటారు. ఇదంతా అకాడమీల పేరుతో సాగుతున్న విద్యా వ్యాపారం. నీట్, ఐఐటి, జెఈఈ వంటి కోర్సులకు శిక్షణ పేరుతో కొన్ని విద్యాసంస్థలు సాగిస్తున్న చీకటి వ్యాపారం. విద్యాసంస్థలలో వచ్చే లాభాల రుచి చూసిన కొందరు ఈ తరహాలో నీట్, జెఈఈ, ఐఐటి కోచింగ్‌కు ఓ సెంటర్ ఏర్పాటు చేశారు. తల్లితండ్రులు, విద్యార్ధుల ఆశలను, ఆకాంక్షలను ఆసరాగా చేసుకుని భారీగా డబ్బు గుంజుతున్నారు.తల్లితండ్రుల బలహీనతలను క్యాష్ చేసుకుంటున్న అకాడమ్మీల అక్రమాలపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :








## 25న పిఠాపురంలో పవన్ కళ్యాణ్

# పర్యటన

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లుచేయాలనిజిల్లాకలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం శాసన సభ్యులు కొణిదెల పవన్‌కళ్యాణ్ ఈనెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం జిల్లాకలెక్టర్ షణ్మోహన్..జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్,జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురం ఆర్ఆర్‌బి హెచ్ఆర్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ...ఈనెల 25న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా పిఠాపురంలోని పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం, రచ్చబండ కార్యక్రమం, మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో ఆయన

- తరువాయి 2లో..

## ఆర్థిక ఫలాలు లక్షిత వర్గాలకు సంపూర్ణంగా అందాలి..

- అమలాపురం ఎంపీ హరీష్



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు లక్షిత వర్గాలకు అందించడంలో అధికారులు కీలక భూమిక పోషించాలని స్థానిక పార్లమెంట్ సభ్యులు జి.హరీష్ మాధుర్ అన్నారు. జిల్లా పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలతీరు తెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై స్థానిక కలెక్టరేట్లో బుధవారం

- తరువాయి 2లో..

## ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు జూన్ నాటికి అందాలి

- రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల

**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు అందించేందుకు పోలవరం ఎడమ కాలువ పనులను ముమ్మరంగా చేపట్టి వచ్చే జూన్ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించారు.బుధవారం మంత్రి రామానాయుడు బెండపూడి, అన్నవరం, కృష్ణవరంలలో పర్యటించి జరుగుతున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పరిశీలించారు. తదుపరి అన్నవరంలోని వన్ కన్వెషన్ హాలులో పోలవరం ప్రోజెక్ట్ ఇంజనీర్లు, వివిధ ప్యాకేజిల కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో ఆయాపనుల పురోగతిని సమీక్షించి పూర్తి చేసేందుకు టార్గెట్ తేదీలను ఆదేశించారు.అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పర్యటనలో పరిశీలించిన అంశాలను, అధికారులతో సమీక్షించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణంగా 2027 నాటికి పోలవరం ప్రోజెక్ట్ పూర్తయ్యే లోపు గోదావరి వరద జలాలను పుష్కర, పురుషోత్తపట్టణం

- తరువాయి 2లో..





# అకాడమ్మీలు.. అక్రమాలు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** తల్లిదండ్రుల బలహీనతలను కోచింగ్ అకాడమీలు క్యాష్ చేసుకుంటున్నాయి. తమ పిల్లల భవిష్యత్ కోసం అప్పులు చేసైనా కోచింగ్ సెంటర్ల నిర్వాహకులను సంపన్నులను చేస్తున్నారు. అయితే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు కళాశాలలకు అడ్మిషన్లు పూర్తిస్థాయిలో రాకపోవడంతో అకాడమీల్లో చేరినవారిని తమ విద్యార్థులుగా చూపించుకుంటూ వ్యాపారం చేసుకుంటున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, తుని, కడియం, గోకవరం తదితర ప్రాంతాల్లో అకాడమీలు పెద్ద సంఖ్యలో నడుస్తున్నాయి. వీటికి ఇంటర్ బోర్డు అధికారిక అనుమతులు ఉండవు. అయినా పెద్ద పెద్ద ప్లెక్సీలతో ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను ఆకర్షిస్తూ... నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమాలకు పాల్పడుతున్నారు.

**ఇంటర్ విద్యార్థులే టార్గెట్..**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాలలోని నగరాలు, మున్సిపాలిటీలలో పలు ప్రైవేట్ జూనియర్ కశాలాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులను అకాడమీ వారు ఎంచుకుంటారు. చాలా అకాడమీలకు అనుమతులు ఉండవు. కానీ పెద్దయెత్తున క్యాంపెయిన్ చేసి... సెంటర్లు నిండేలా విద్యార్థులను రాబడుతారు. అకాడమీల్లో చేరే విద్యార్థుల పేర్లు ఎక్కడో... కాలేజీ రికార్డుల్లో ఉంటాయి. కోచింగ్ అంతా అకాడమీల్లోనే నడుస్తుంది. వారి అటెండెన్స్, అడ్మిషన్లు వివరాలు కాలేజీలో... తరగతులన్నీ అకాడమీల్లో ఉండేలా ప్లాన్ చేసి అమలు చేస్తున్నారు. ఈ తరహాలో వందలాది మంది విద్యార్థులకు నీట్, ఐఐటి, ఎపిఈఎపి సెట్, జెఈఈ వంటి కోర్సులకు లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నారు. కొన్ని డమ్మీ అకాడమీలు పెద్ద డ్రామా నడుపుతున్నాయి.

**ఇక్కడ తల్లిదండ్రుల ఆశలే రాబడి...**డమ్మీ అకాడమీల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేసేవారూ ఉన్నారు. లాంగ్‌టర్మ్, షార్ట్ టర్మ్ పేరిట ఒక్కో విద్యార్థి నుంచి రూ.50 వేలు, రూ.1.20 లక్షలు, రూ.2.20 లక్షలు వరకూ తీసుకుంటున్నారని తెలుస్తోంది. అకాడమీల్లో పెద్దగా వసతులు కల్పించడం లేదు. చిన్న చిన్న గదుల్లో, చీకటిలో తరగతులను నిర్వహిస్తున్నారు. తాగునీటిని కూడా తగినంతగా సరఫరా చేయరు. సరిపడినన్ని టాయిలెట్లు ఉండవు. అయినా సరే... తమ భవిష్యత్ కోసం అన్ని ఇబ్బందులనూ భరిస్తూ విద్యార్థులు చేరుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా... విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి పెద్దయెత్తున ఫీజులు అక్రమ వసూఉ చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు, విద్యార్థుల ఆశలే అకాడమీ నిర్వాహకులకు రాబడిగా మారుతోంది. ఉమ్మడి గోదావరి జిల్లాలలో వందల సంఖ్యలో అకాడమీలు, కోచింగ్ సెంటర్లు ఇంటర్ బోర్డు అనుమతులు లేకుండా నడపబడుతున్నాయి..

**ఆర్.ఐ.వో.కు కాసుల పంట..!..**నీట్, జెఈఈ, ఐఐటి పేరుతో చాలా అకాడమీలు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు నమోదు చేసి, చీకటి ఒప్పందం కుదుర్చుకుని జోరుగా అక్రమాల వ్యాపారం చేస్తున్నారు. లక్షలకు లక్షలు ఫీజులు గుంజుతున్నారు. సరైన ఫ్యాకల్టీలతో శిక్షణ ఇవ్వడం లేదు. అరకొర వసతులు కల్పిస్తున్నారు. అనుమతులు లేకుండా నడుపుతున్న అకాడమీలపై చర్యలు తీసుకోవాల్సిన ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కాసులకు అమ్ముడు పోతున్నారు. తనిఖీలకు వెళ్ళడం లేదు. తప్పక వెళ్ళినా ముందే సమాచారం ఇచ్చి వెళుతున్నారు. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు కార్యదర్శి ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు వేడుకొంటున్నారు.

# ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు జూన్ నాటికి అందాలి

మొదటిపేజి తరువాయి

లిఫ్టులతో 5వేల క్యూసెక్కుల నీటిని ఉత్తరాంధ్ర జిల్లాలకు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువ పనులను వచ్చే జూన్‌నాటికి పూర్తిచేయాలని అధికారులను, ఎజెన్సీలను ఆదేశించామని తెలిపారు.నిర్ధేశించుకున్న లక్ష్యాల కనుగుణంగా పనులు జరుగటం లేదని,లక్ష్యాని కంటేసుమారు 30శాతం వెనుకబడి ఉన్నాయని ఆయనఅసంతృప్తి వెలిబుచ్చారు. పూర్తి స్థాయిలోమెషినరీ,ఎక్సకవేటర్లు, టిప్పర్లు, డంపర్లు,రోలర్లు,బ్యాచింగ్ ప్లాంట్‌లు,సిబ్బంది సమాకుర్చుకోకపోవడంపై ఏజెన్సీలు, అధికారులపై మంత్రి ఆగ్రహంవ్యక్తం చేసారు.జూన్ నాటికి ఎట్టి పరిస్థితులలో పనులు పూర్తి కావాలని,కాకుంటే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.హైవే క్రాసింగ్‌బ్రిడ్జి,పంపా అక్విడెక్ట్, కృష్ణవరం సైఫన్ వంటి క్లిష్టతరమైన పనులు సకాలంలో పూర్తి చేసేలా అధికారులకు సూచనలు చేసామని, అలాగే పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగేలా అవసరమైన సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్లను కోరామని ఆయన తెలిపారు. తన క్షేత్ర పర్యటన అంశాలను వివరిస్తూ 2014-19 వరకూ జరిగిన పనులు తరువాత వైసీపీ ప్రభుత్వం పోలవరం ఎడమ కాల్వ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందిని, 2019 నుండి 2024 వరకూ ఒక్క తట్ట మట్టి, సిమ్మెంట్ పనులు కూడా జరగలేదన్నారు. జగన్ పాలనలో 5 ఏళ్లపాటు రాష్ట్రానికి తుప్పు పట్టించినట్లే పోలవరం కాలువపనులకు తుప్పు పట్టించారని,నాడుచంద్రబాబుహయాంలో ఎడమకాలువపనులు జరిగితే, మరలా ఇప్పుడు చంద్రబాబే మొదలు పెట్టారని రైతులు చెబుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ముందుగా పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తే, రెండో పర్యటనగా ఎడమ కాలువనే పరిశీలించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు.పోలవరం ప్రోజెక్ట్, పోలవరం ఎడమకాలువ, వెలిగొండ, హంద్రీనీవా,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ప్రాజెక్ట్ లను ప్రాధాన్యత ప్రాజెక్టులుగా,నిర్దేశిత లక్ష్యానికిపూర్తి చేయాలని ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. అనంతరం మంత్రి రామానాయుడు అన్నవరం నుండి బయలు దేరి క్రిష్టవరం చేరుకుని అక్కడ జరుగుతున్న సైఫన్ పనులను స్థానిక శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూతో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేసారు. తదుపరి మంత్రి విజయవాడ తరలివెళ్లారు.ఈ కార్యక్రమా ల్లో పోలవరం ప్రోజెక్ట్ ఛీఫ్ ఇంజనీరు కె.నర్సింహమూర్తి, ఎస్ఈ బి.ఏసుబాబు,ఈఈలు రంగారావు, రాజేశ్వరరావు, శ్రీనివాస్, గోవిందు,ఎగ్జిక్యూటింగ్ ఎజెన్సీలపాల్గొన్నారు.

# 25న పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పర్యటన

మొదటిపేజి తరువాయి

పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. హెలిప్యాడ్‌ను పిఠాపురం ఆర్ఆర్‌బి హెచ్ఆర్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని, హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను హౌసింగ్ పీడీ అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు.

అదేవిధంగా ఆర్ఆర్‌బి హెచ్ఆర్ పాఠశాలలోనిర్వహించే రచ్చబండ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని,ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లనుజిల్లారెవిన్యూ అధికారి, డ్వామా పీడీ,కాకినాడ ఆర్డీవో పర్యవే క్షించాలన్నారు. యు కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లోచేపట్టేఅభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ ఏర్పాట్లను జేడ్పీ సీఈవో చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రథాలపేట అంబేద్కర్ సామాజిక భవనంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ చూడాలన్నారు. అనంతరం పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీఎస్హెచ్ఎస్, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా ప్రతినిధులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సమాచార పౌర సంబంధాల అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బట్టర్ మిల్క్, ఇతర స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గర, గ్రీవెన్స్ స్వీకరణ దగ్గర ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రతిష్టంగా బారికేడ్లను ఏర్పాటుచేయాలని, రోడ్డుభవనాలశాఖ అధికారులను ఆదేశించారు.

వాలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంభాలు పనులను విద్యుత్‌శాఖ చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మనిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నన్నారు.

# ఆర్థిక ఫలాలు లక్షిత వర్గాలకు సంపూర్ణంగా అందాలి..

మొదటిపేజి తరువాయి

జరిగిన దిశజిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మానటరింగ్ కమిటీ సమావేశం విభాగాల పరిధిలో కేంద్రం అమలు చేస్తున్న మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,, జల్ జీవన్ మిషన్, ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, నేషనల్ హెల్త్ మిషన్, పీఎం పోషణ్, సంసద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి విశ్వకర్మ పీఎం సూర్య ఘర్ తదితర కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు. సామాన్యులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహిస్తూ, వారికి కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. 15 ఆర్థిక సంఘం నిధులతో ప్రాధాన్యత పనులకు పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. వివిధ పథకాల అమల్లో నిధులు వినియోగంపై మౌలిక సదుపాయాలు కల్పనపై చర్చించడం జరిగిందన్నారు. రుణాల కల్పనలో లబ్ధిదారులకు ఉన్న సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకు క్రమం తప్పకుండా దిశ మీటింగ్ నిర్వహిస్తూ అర్హులందరికీ లబ్ధిని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. తలసరి రోజువారి సగటున 55 లీటర్లు సురక్షితమైన నీటిని అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పనులను మరింత వేగవంతం చేసేందుకు చర్యలు గైకొన్నామన్నారు. జాతీయ రహదారులు రైల్వే లైన్ ఏర్పాటు ద్వారపూడి రైల్వే స్టేషన్ లో సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సమృద్ధిగా వినియోగించాలని, లబ్దిదారులకు పూర్తి స్థాయిలో ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పలు అంశాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ మండలాల ప్రజలకు అత్యంత లబ్ధి చేకూర్చే గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధిక పని దినాలు కల్పించేలా, పూర్తి వేతనం అందిం చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఔత్సాహికులకు పరిశ్రమల శాఖ నుంచి పూర్తి సహకారం అందించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ లో చేర్చాలని, వారికి అండగా నిలవాలన్నారు. ప్రకృతి వ్యవ సాయ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, డయేరియా లాంటి వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లా వాసులకు పరిశుద్ధమైన తాగునీరు అందించాల న్నారు. క్రీడా మైదానా లను అభివృద్ధి చేయాలని, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించే స్థాయికి మన మైదానాలు ఉండేలా చర్యలు చేపట్టాలని, దానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. విద్యా రంగంలో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

సామాజిక పింఛన్ల అంశంపై జరిగిన సమీక్షలో భాగంగా ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను వెల్లడించారు. మండపేట శాసనసభ్యులు అంచనాల కమిటీ చైర్మన్ వి.జోగేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి మూలాధారం త్రాగునీరు పారిశుధ్యం అత్యంత కీలకమన్నారు ఆసుపత్రులలో ప్రసూతి వైద్యుల ఖాళీలను నింపాలని కోరారు. నరేగా పథకం అమలులో ప్రస్తుతం ఉన్న సరాసరి పని దినాల సంఖ్య 48 ను వంద రోజులకు పెంచుతూ జిల్లా గ్రామీణాభివృద్ధిలో అభివృద్ధి చెందేలా చొరవ చూపాలన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో అమృత్ సరోవర్ చెరువుల అభివృద్ధి పథకానికి చర్యలు ముమ్మరం చేయాలన్నారు. పశుగ్రాసం కొరత లేకుండా గడ్డి సేకరణకు ఉపాధి పనులను అను సంధానం చేయాలని కోరారు. భవిష్యత్తు అభివృద్ధికి డేటా ఆధారిత పాలన కీలకమని సూచించారు. సూర్యఘర్ పథకాన్ని రాయితీలతో ప్రోత్సహించి ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలన్నారు నైపుణ్య శిక్షణల ద్వారా ఆర్థిక ప్రగతికి పాటుపడాలన్నారు పీఎం శ్రీ పాఠశాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి కాంపోనెంట్ వారిగా వసతులను మెరుగుపరచాలన్నారు. విద్యార్థి బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్య పునాదన్నారు.

. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా పేదరిక నిర్మూలనకు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేయాలన్నారు కేంద్ర జనరంజక పథకాలద్వారా పేదరిక నిర్మూలన దిశగా ముందడుగు వేయాలన్నారు. 2027 నిర్వహించనున్న పుష్కరాలకు నియోజ కవర్గాల స్పెషల్ ఆఫీసర్ల సమా వేశం నిర్వహించి పుష్కర రిక్వైర్మెంట్ నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు డొక్కా సీతమ్మ మధ్యా హ్నబడి భోజనం ద్వారా విద్యార్థుల పోషకాహార స్థాయిలను మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్,జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావు, ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రభంజనం





- ప్రథమ, తృతీయ స్థానాలలో
పి.వెంకటాపురం డా.అంబేద్కర్ గురుకుల పాఠశాల
- ప్రథమ స్థానంలో శీలి ప్రైజి (572),
తృతీయ స్థానంలో శీలి సుచిత్ర ( 567)

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం పి.వెంకటాపురం గ్రామంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.సుశీల మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలో పి.వెంకటాపురం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు శీలి ప్రైజి 572 మార్కులతో మొదటి స్థానంలోనూ అలాగే శీలి సుచిత్ర 567 మార్కులతో తృతీయ స్థానంలోనూ ఉన్నారని, మా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత తీసుకొచ్చినందుకు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అలాగే తమ తోటి ఉపాధ్యాయ సిబ్బందికి సహచర సిబ్బందికి పాఠశాల ఇతర సిబ్బందికి తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం తమ పాఠశాలకు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కూటమి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, అలాగే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, గతంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పాఠశాలను పర్యటించి మెరుగైన సదుపాయాలు కల్పించారని, అందుకు అయనకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం

- ఆదివాసి నాయకుల డిమాండ్
- ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 30 లోగా ప్రభుత్వం ఏజెన్సీ డిఎస్సిని ప్రకటించకపోతే ఆదివాసులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆదివాసి నాయకులు హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ముందు జేఏసీ, గిరిజన సంఘం, దండకారణ్య సంఘం నాయకులు ధర్నా నిరసనచేపట్టారు. ఏజెన్సీ డీఎస్సీ ని ప్రకటించే వరకు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ నిర్వహించేసభలు సమావేశాలుకు హాజరు కాకూడదు అన్నారు.అలా చేసినట్లయితే ఆదివాసి ఓట్లతో గెలిచిన మీరు ఆదివాసి ద్రోహులుగా నిలిచిపోతారని దండ కారణ్య విమోచన కమిటీ సౌత్ రీజియన్ ప్రెసిడెంట్ వంతుబాలకృష్ణ అన్నారు. ఆదివాసులు డిమాండ్లు మేరకు బుధవారం జరగాల్సిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసి వడుగుల జ్యోతి,ఎంపీటీసీలు,సర్పంచ్‌లు ఆదివాసులకు మద్దతుగా నిలిచారు. ఈప్రాంతం ఆదివాసులసమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఎంపీడీవో యాదగిరేశ్వరరావును ఆదివాసీ నాయకులు కోరారు. మెగా డి ఎస్సీనోటిఫికేషన్‌తో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి విద్యార్థులకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఆదివాసి జెఏసి రాజవొమ్మంగి కమిటీ తీవ్రంగా ఖండించడం జరిగింది . ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు ఆదివాసులు తోనే భక్తి చేయాలని అలా కాకుండా ఇతరులతో భర్తీ చేస్తే న్యాయం జరిగే వరకు ఆదివాసి జెఏసి పోరాటం చేస్తూనే ఉంటుందని జెసి నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం ఆదివాసులు గొంతు కోసే ప్రయత్నం చేస్తుంటే ఎమ్మెల్యే ఎంపీలు సోద్యం చూస్తున్నారు.అనిఆవేదనవ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల పేషా కమిటీ సభ్యులు తాము సూరిబాబు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, జెఏసి నాయకులు వజ్రపు అప్పారావు, కోండ్ల సూరిబాబు, జగన్నాథం తదితర ఆదివాసి నాయకులు పాల్గొన్నారు. స్థానిక్ సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ నరసింహమూర్తి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకల దుశ్చర్య అమానవీయం:మంత్రి కందుల దుర్గేష్

- ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి, మధుసూదన్‌లకు నివాళి అర్పించిన మంత్రి దుర్గేష్
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విశాఖకు చెందిన జె.ఎస్. చంద్రమౌళి, కావలికి చెందిన మధుసూదన్ కుటుంబాలకు మంత్రి దుర్గేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు.మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఇది హృదయ విదారకమైన, హేయమైన, అమానుషమైన చర్యగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# రక్తదానం చేద్దాం - మరొకరి ప్రాణాలు కాపాడుదాం

- రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్



**కాజులూరు, మేజర్‌న్యూస్ :** అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. బుధవారం కాజులూరు మండలం పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన ఎంపీడీవో రాంబాబును, ఎంఈఓ డేవిడ్ రాజు, ఇతర రక్త దాతలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు.రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తలసేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని,వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. రక్త సేకరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రెడ్ క్రాస్‌సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అభినందించారు. ఈరక్తదాన శిబిరంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు,ఎంఈఓలు డేవిడ్ రాజు, జాన్, వ్యవసాయ శాఖ అధికారి అశోక్,ఏపీవో వెంకటలక్ష్మి, మండల ఇంజనీరింగ్ అధికారి, భవాని శంకర్,డాక్టర్ రామ్మోహన్ ప్రసాద్, సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం వ్యవసాయ కార్యాలయంనందు బుధవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించి, రైతులకు మద్దతు ధర గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించినటువంటి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా 17శాతం తేమ వచ్చేవరకు రైతులు ధాన్యం ఆరబెట్టుకోవాలని, రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం కల్పించినటువంటి మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలని ఆమె సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసినటువంటి రైతులకు 24 గంటలలోగా రైతుల అకౌంటులోకి డబ్బులు జమచేయడం జరుగుతందని,కావున రైతు లందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు రైతులు ధాన్యం అమ్ముకోవాలని, ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పి.వి.శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారులు ఎన్.వి.వి.ప్రసాద్,బి.రాగస్రావంతి, విఏఏలు విష్ణు, రైతులు ముత్యాలశ్రీనివాసరావు, కనపర్తి బాబూరావు, బందారుదాశరధి, మహరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో 'లెనోరా' విద్యార్థిని ఫస్ట్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షల్లో రంపచోడవరం లెనోరా పబ్లిక్ స్కూల్ విద్యార్థిని 555 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. రంపచోడవరం గ్రామానికి చెందిన బత్తుల మార్గదర్శి కుమార్తె బత్తుల శ్రావ్యదర్శి 555 మార్కులతో విజయం సాధించారు. మంచి మార్కులతో విజయం సాధించిన శ్రావ్యదర్శిని లెనోరా విద్యా సంస్థల చైర్మన్ అం డ్ సెక్రెటరీ డాక్టర్ బి.జాన్ రత్నం, లెనోరా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సుభాషిణిసిలువ కుమారి,ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు నిరసిస్తూ వైఎస్ఆర్సిపి నిరసన ర్యాలీ

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మంగళవారం కాశ్మీర్లో పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంపై 28 మంది మరణించిన సంగతి విదితమే అయితే దీనిపై వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం సాయంత్రం కోనసీమ ముఖద్వారం అయినా రావులపాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి మృతులకు ఆత్మశాంతి కలగాలని ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించాలని నిరసన ర్యాలీ చేశారు. కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి దేవిద్రాజు, కర్రి నాగిరెడ్డి, కప్పల శ్రీధర్, కర్రి అశోక్ రెడ్డి, తమ్మన శ్రీనివాస్, దొమ్మేటి అర్జున్ రావు, మార్గన గంగాధర్, సాకా ప్రసన్న కుమార్, నెల్లి లక్ష్మీపతి, నాగ మోహన్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, సభ్యత మోహన్ రావు, కోనాల రాజు, బొక్క ప్రసాద్, గంధం అన్నవరం పాల్గొన్నారు.


## అమలాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 94/2018-జి1 తేది. 23.04.2025

అమలాపురం పట్టణ జి.ఐ.యస్. బేస్డ్ మాస్టర్ ప్లాన్ ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.57, యం.ఎ. & యు.డి. డిపార్ట్‌మెంట్ తేది. 01.04.2025 నందు అమలాపురం పట్టణమునకు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ యాక్టు-2016 నందలి సెక్షన్ 13 ననుసరించి జోనింగ్ రెగ్యులేషన్సుతో కూడిన జి.ఐ.యస్. బేస్డ్ మాస్టర్ ప్లాన్‌ను ఆమోదించియున్నారు.

అందుపై ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సదరు ఆమోదిత మాస్టర్ ప్లాన్ కాపీను ప్రజల పరిశీలనార్ధం అమలాపురం పురపాలక సంఘ కార్యాలయ నోటీసు బోర్డు నందు ప్రచురించడమైనది. (మాస్టర్ ప్లాన్ కాపీ పట్టణ ప్రజల పరిశీలనార్ధం 6 నెలలపాటు పురపాలక సంఘం కార్యాలయం నందు ఓపెన్ చేసి ఉంచబడును)

ప్రచురించబడిన ప్రదేశము : కార్యాలయ నోటీసు బోర్డు, అమలాపురం పురపాలక సంఘం.

ప్రచురించబడిన తేదీ : ది. 23.04.2025

కమిషనర్,
అమలాపురం పురపాలక సంఘం

# జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని దినాలు కల్పించాలి

– ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాన్ని 90 రోజుల పని దినాలు కల్పించాలి
– ఉపాధి హామీ కూలీలకు బీమా పథకం కింద పేర్లు నమోదు పై దృష్టి సారించాలి
– గృహ నిర్మాణం కోసం 90 రోజుల పని దినాలు లక్ష్యాలను సాధించేందుకు సరైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
– జిల్లా కలెక్టర్ ప్రశాంతి



రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు జారీ చేయడం, ఆమేరకు ఉపాధిహామీ పని దినాలు లక్ష్యాలను నూరు శాతం సాధించాలని , గృహ నిర్మాణ పనులకు 90 రోజుల పని దినాలు లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటి నుంచే క్షేత్ర స్థాయిలో ప్రణాళికలు అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుంచి డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వర రావు తో కలిసి ఉపాధి హామీ పథకం అమలు తీరుపై , ఇంచార్జీ హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి తో కలిసి గృహ నిర్మాణ పనులపై మండల అభివృద్ధి అధికారులు, హౌసింగ్ అధికారులు, డ్వామా సహాయ ప్రాజెక్ట్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం కింద 168140 జాబ్ కార్డు దారుల నమోదు కాగా ఇప్పటి వరకు 1,22,931 మందికి పని దినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో సీజనల్ పనుల వల్ల మిగిలిన కుటుంబాలకి రానున్న రోజుల్లో పని దినాలు కల్పించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటి నుంచి ఆయా ఎంపిడివో లు ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు సూచనలు, స్థానిక ప్రాధాన్యతలు అనుసరించి ఉపాధి హామీ పని దినాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి రోజు 58 వేల పనిదినాలు కల్పించే విధానంలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు, అందులో భాగంగా 38,171 మేర లక్ష్యాలు సాధించినట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేసారు. జిల్లాలో సగటున ప్రతి రోజు సాధారణ పనిదినాలు 33,725 , వ్యక్తిగత పనిదినాలు 2,068 , హౌసింగ్ పనిదినాలు 2,378 మేర ఉపాధిహామీ పనిదినాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఉపాధిహామీ కూలీలకు బీమా పథకం అమలు చేసి కుటుంబ భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు..పీఎం జీవన్ జ్యోతి పథకం కింద రూ.436 వార్షిక ప్రీమియం చెల్లింపు ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ఒక సంవత్సరం కాలపరిమితి గల, పునరుత్పాదక జీవిత బీమా పథకం, ఏ కారణం చేతనైనా మరణిస్తే ?2 లక్షల జీవిత బీమాను అందిస్తుందన్నారు. సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ఉన్న 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులకు అందుబాటులో ఉందన్నారు. పీఎం సురక్ష బీమా యోజన కింద వార్షిక చందా రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.2 లక్షలు మేర బీమా చెల్లించడం జరుగుతుందని తెలిపారు.. ప్రతి ఒక్క ఉపాధిహామీ కూలీలకు బీమా పథకం అమలు చేయాలని స్పష్టం చేశారు.

–హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించి సమీక్ష : గృహా నిర్మాణ పనులు కోసం 27,483 కుటుంబాలకు 22.38 లక్షల మేర పనిదినాలు కల్పించి, రూ.59 కోట్ల 73 మేర ఆర్థిక అంచనాలు వేసామన్నారు. వాటిలో 20.33 లక్షల పనిదినాలు, రూ.55 కోట్ల 21 లక్షల మేర పనులకు సంబంధించి ఉపాధిహామీ పనిదినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.. మిగిలిన వాటికి చెంది రబీ సీజన్ అనంతరం వాటిపై దృష్టి పెట్టడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో హౌసింగ్ ఉపాధి హామీ పని దినాలు లక్ష్యాలను సాధించడంలో రాష్ట్రంలో 91 శాతం మేర మ్యాపింగ్ చేసి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా లక్ష్యాలను సాధించేందుకు లబ్ధిదారులతో ఆయా హౌసింగ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.. జిల్లాలో 10,794 ఇండ్ల నిర్మాణం లక్ష్యంలో ఇప్పటి వరకు 5160 గృహాలను నిర్మాణం పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్రం లో ఆరోవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. స్టేజ్ కన్వర్షన్‌లో 1232 గృహాలకు గానూ 476 (39%) రాష్ట్రంలో 4వ స్థానంలో, నిధుల చెల్లింపులో రూ.3 కోట్ల 4 లక్షలకు రూ .88 లక్షలు (29%) మూడోవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.తొలి స్థానంలో నిలవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాలి

– వెలుగు ప్రాజెక్టు మేనేజర్ ఎల్ హెచ్ కేశవ్



రౌతులపూడి, మేజర్ న్యూస్ : మహిళల ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిఆర్డిఏ వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎల్‌హెచ్ కేశవ్ అన్నారు. రౌతులపూడి స్థానిక మండల సమైక్య భవనంలో ఏపిఎం నాగమణి ఆధ్వర్యంలో మహిళ సమైక్య నెలవారీ రెగ్యులర్ ఈసీ సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో రెగ్యులర్ అజెండా అంశాలను సమీక్షించారు. తదుపరి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన ఐఎఫ్‌సి మరియు ఎఫ్‌పిఓ కార్యక్రమాలపై పునఃసమీక్ష చేయడం జరిగిందన్నారు .సూర్యఘర్ పథకం గురించి సభ్యులకు వివరించారు.

అనంతరం కొన్ని రికార్డులను పరిశీలించారని తెలిపారు.ఈ సమావేశానికి సీసీలు,ఐఎఫ్‌సి క్లస్టర్ ఇంచార్జి,ఎఫ్‌పిఓ సభ్యులు,సిఆర్పీలు వివోఏలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యర్రగుంటలో మొదటి విడత ఐ.ఆర్.ఎస్. పిచికారీ



ఏటపాక,మేజర్‌న్యూస్ : మలేరియా నివారించేందుకు ముందస్తు చర్యలో భాగంగా దోమల మందు పిచికారి కార్యక్రమం–2025 సంవత్సరపు మొదటి విడత ఐఆర్ఎస్ (ఇండోర్ రెసిడ్యుఅల్ స్ప్రే) పిచకారి ఏప్రిల్ 23న బుధవారం నాడు అల్లూరి సీతారామరాజు జిలాఎటపాక మండలం నెల్లిపాక పిహెచ్‌సి పరిధిలోని యర్రగుంట గ్రామంలో డా.విష్ణు ప్రియా, డా.నాగమణి, గ్రామ సర్పంచ్ పొడియం మణి, ఎఎంఓ శ్రీనివాస్ రాజు, పీహెచ్సి నెల్లిపాక సందర్శించి ల్యాబ్ రికార్డ్స్ వెరిఫై చేసి యర్రగుంట స్ప్రేయింగ్‌లోసందర్శించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ దోమల లోని ఎనాఫిలస్ రకం కుట్టడం వల్ల ప్రాణాంతకమైన మలేరియా వ్యాధి సోకుతుందని కాబట్టి దోమలు మన చుట్టుపక్కల పెరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అందులో భాగంగా దోమల నివారణ మందు ఐఆర్ఎస్ (ఇండోర్ రెసిడ్యుఅల్ స్ప్రే) పిచకారి కార్యక్రమానికి పూర్తిగా సహకరించాలని తెలియజేశారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఇళ్ళు, వసారాలు, పశువుల, మేకల పాకలు, కోళ్ల పాకలు ఏది వొదలకుండా దోమల నివారణ మందు ఐఆర్ఎస్ పిచకారి చేయడం సిబ్బంది కర్తవ్యం, అలానే చేయించడం ప్రజల ప్రతిఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారం లేనిదే ఈకార్యక్రమం సంపూర్ణం కాదని, మలేరియా మహమ్మారిని నిర్మూలించలంటే ప్రజలు, వైద్య సిబ్బందికి సహకరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడియం మణి, ఎంపీహెచ్ ఇఓ శ్రీనివాస్‌మూర్తి, సూపర్వైజర్ సీతమ్మ,ఎంటిఎస్ రాజేష్ పంచాయతీ సెక్రటరీ,ఏఎన్ఎంలు, హెల్త్‌అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఎరిణమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్



రావులపాలెం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవతలు శ్రీ ఎరిణమ్మతల్లి, శ్రీ పోలేరమ్మతల్లి అమ్మవార్ల తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ బుధవారం నాడు గ్రామ దేవతలను దర్శించుకున్నారు. పసుపు, కుంకమ, చీర, రవిక, గాజులను గ్రామ దేవత శ్రీ ఎరిణమ్మతల్లికి సమర్పించుకుని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఆయనతో పాటు రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై ఎం.అశోక్ అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలలో మెరిసిన మల్లెతోట విద్యార్థి సంతోష్



చింతూరు, మేజర్‌న్యూస్ : మార్చి 2025లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో మల్లెతోట ఆశ్రమ పాఠశాల విద్యార్థి, మల్లెతోట గ్రామ వాస్తవ్యుడు గొర్రె సంతోష్ 565 అధ్యధిక మార్కులు సాధించి చింతూరు మండలానికే వన్నె తెచ్చాడు. సంతోష్ తల్లితండ్రులు బాబురావు గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ ఉండేవారు. తల్లీ శాంతమ్మకి పరీక్షలకు ముందు పేరాలాసిస్ రావడంతో సంతోష్ ఎంతగానో వ్యధ చెందుతూ, వాళ్ళ అమ్మ ఆరోగ్యం కుదుటపడాలనే ఉద్దేశంతో ఆసుపత్రికి తీసుకొని వెళ్తూ ఉండేవారు. అలాంటి క్లిష్ట పరిస్థితులలో కూడా తన బాధను దిగమింగుకుంటూ కష్టపడి చదివి మార్చి పబ్లిక్ పరీక్షలో అధ్యధిక మార్కులు 565 మార్కులు సాధించి అందరిని ఆశర్యపరిచాడు. విద్యార్థి సంతోష్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## బీవీసీలో గుండె పోటుకు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు




అల్లవరం,మేజర్‌న్యూస్ : స్థానిక బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో 'విజయ్ కటకం హార్ట్ ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థ మరియు కళాశాల యొక్క సంయుక్త ఆధ్వర్యంలో గుండెపోటు వచ్చినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్సపై ఇంజనీరింగ్ విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన సదస్సు జరిగింది.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.మహేశ్వర్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ గుండె సంబంధితమైన సమస్యలు ప్రపంచంలోని మరణాలకు ప్రధానమైన కారణంగా ఉంటున్నాయని వాటిని నివారించ దానికోసం ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విజయ్ కటకం హార్ట్ ఫౌండేషన్ సీఈవో వడ్లాన కిరణ్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన మొదటి గంట చాలా కీలకమైనదని, ఆ సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్స ఎలా చేయాలో తెలియక ఎంతోమంది ఆప్తులను కోల్పోతున్నారని, అందుకోసమే తన సంస్థ ఈఅవగాహన సదస్సులు విస్తృతంగా చేపట్టిందని తెలియజేశారు. సిపిఆర్ ఎలా చేయాలో అధ్యాపకులకు, విద్యార్థులకు అందరికీ స్వయంగా నేర్చుకునేలా వారి చేత సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ప్రవీణ్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ బి.వి.రామన్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ ఎస్టి నాయుడు, ఎ.దుర్గా మాధురి, డాక్టర్ ఏ నాగేశ్వరరావు, డాక్టర్ పాద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి ఉపయుక్తమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను కళాశాల సెక్రటరీ బోనం కనకయ్య, ఛైర్మన్ బోనం కృష్ణ సతీష్ లు అభినందించారు.

# సారా బట్టీలపై దాడులు... 60 లీటర్లు సారా స్వాధీనం





**– ముగ్గురు వ్యక్తులు అరెస్ట్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ప్రాంతంలో నాటు సారా నిర్మూలనలో భాగంగా రంపచోడవరం ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో దాడులు కొనసాగిస్తున్నారు. దేవీపట్నం మండలంలో గత నాలుగు రోజులుగా జరిపిన దాడుల్లో ముంపు గ్రామమైన నాగులపల్లి గ్రామంలో నాటు సారా తయారుచేసి మైదాన ప్రాంతమైన సీతానగరం మండల ంలోకి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుండి 60 లీటర్లు నాటు సారా స్వాధీన పర్చుకున్నామన్నారు. అలాగే ఈ దాడిలో 400లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసి సారా రవాణాకు ఉపయోగిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ శ్రీధర్ తెలిపారు. కాగా గోదావరి ఒడ్డున ముంపు గ్రామమైన పోచమ్మ గండి గ్రామంలో దాడులు జరిపి అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుండి 20 మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ రామన్నపాలెం గ్రామంలో 800 లీటర్ల బెల్లపు ఊట, 20 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే అంగుళూరు గ్రామస్తుడు రేచుకట్ల అప్పన్న బాబు అనే వ్యక్తి బైండోవర్ అయిన తర్వాత మరలా దొరికినందువలన ఆ వ్యక్తిని దేవీపట్నం తాసిల్దార్ ఎదుట హాజరు పరిచి రూ పదివేలు అపరాధ రుసుమును ప్రభుత్వానికి కట్టించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎవరైనా నాటు సారా తయారుచేసినా అమ్మినా నేరాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామన్నారు. ఒకవేళ మరలా పట్టుబడితే మండల తాసిల్దార్ ఎదుట హాజరుపరిచి ఒక లక్ష రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. అయినా నేరస్తులు మారకపోతే పీడి యాక్ట్ ఉపయోగించి ఒక సంవత్సరం వరకు రిమాండ్ ఉండే విధంగా చేస్తామని హెచ్చరించారు. ఎవరి వద్దనైనా నాటుసారా సంబంధిత సమాచారం ఉంటే రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడులలో రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్స్పెక్టర్ పైడేశ్వరరావు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఇంద్రజిత్, సబ్ ఇన్స్పెక్టర్ గిరిబాబు, హెడ్ కానిస్టేబుల్ నాయుడు, సన్యాసిరావు, సత్యనారాయణ మూర్తి, కానిస్టేబుల్లు రమణ, నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు అభినందనలు తెలిపిన ఏడీ రాజు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** నూతనంగా బాధ్యతలు తీసుకున్న ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ ఎ.మోహన్‌ను కోనసీమ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయ నిర్వహణ అధికారి పెన్మత్స సత్య నారాయణరాజు మర్యాద పూర్వ కంగా కలిశారు. అయన కార్యాలయంలో బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎ.మోహన్‌కు అభినం దనలు తెలిపారు. విజయవాడ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాల యంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురం డిటిఓ కార్యాలయలో పరిపాల నాధికారి పెన్మత్స సత్యనారా యణరాజు భాద్యతలు నిర్వహిస్తున్నారు.

# పవర్ టిల్లర్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రైతుల అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పవర్ టిల్లర్ లను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన కల్లూరి వీరభద్రం, పేరవరం గ్రామానికి రావిపాటి కాశీ విశ్వనాథం, ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఇందుకూరి సూర్యనారాయణ రాజు లకు సబ్సిడీపై ఈ పవర్ టైలర్‌లను అందించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాయల జగన్నాథం, కాస సాగర్, సాధనల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిబ్బంది పెద్దల సహకారమే ప్రగతికి కారణం

**– టి.ఎన్.యూ.ఎస్. రాష్ట్ర కార్యదర్శి జయరాజు**



**కడియం,మేజర్‌న్యూస్ :** ఏ సంస్థ అయినా అభివృద్ధి చెందాలంటే యాజమాన్య నిర్వహణతోపాటు సిబ్బంది తోడ్పాటు కూడా అత్యవసరమని తెలుగునాడు ఉపాధ్యాయ సంగం రాష్ట్ర కార్యదర్శి కే.జయరాజు అన్నారు. బుధవారం మండలపరిషద్ ప్రాధమిక పాఠశాల, వేమగిరి తోట-1 నందు మధ్యాహ్నం తలిదండ్రుల అభినందన సమావేశం నిర్వహించారు. ఈ పాఠశాలకు జిల్లాస్థాం యిలో మంచి గుర్తింపు వచ్చిందని శాసనసభ్యులు మండలాధికారులు అంటున్నారని, అందుకు గ్రామపెద్దల సహకారం సిబ్బంది తోడ్పాటు కారణమని హెడ్ మాస్టర్ జయరాజు అన్నారు. పాఠశాల పనితీరు బాగుందని తెలుగుదేశం కమిటీ పార్టీ నాయలు గుత్తుల కృష్ణ (ము త్యం), యనమదల రాజు, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు డి.సాయి కృష్ణలు అన్నారు. ఈ పాఠశాల ప్రగతి అందరికి ఆదర్శనీ యమని మండలవిద్య శాఖాధికారులు ఎం.ఎస్.మణి కుమార, ఏడిద నాగేశ్వరరావులు అన్నారు. ఈ సందర్భంగా హెడ్మా స్టర్ జయ రాజును ఉపాధ్యాయ నాయకులు పీ.సీ.ఎచ్.కొండలరావు ఎం.ఈ.ఓ లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పూలమాల, దుశ్శాలువాలతో సన్మానించారు. అలాగే ఇంతకాలం తమకు సహకరించిన ఎం.ఈ.ఓ.లను సహొపాధ్యాయులు యతం నాగమణి, ఎస్.సతీష్ బాబులను జయరాజు సత్కరిస్తూ వారి తోడ్పాటుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థు లందరకు స్వీట్స్ హెడ్మాస్టర్ పంపిణీ చేశారు.

# జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌ను కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు బుధవారం కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మీడియా,పత్రికలు ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలిచి పని చేస్తాయన్నారు. అయితే జర్నలిస్టులపై నేరుగా, సోషల్ మీడియా ద్వారా కొంతమంది ఉద్దేశపూర్వకంగా బెదిరింపులకు దిగు తున్న ఉదాహరణలను ఆయనకు వివరించారు. తప్పు ఎవరు చేసినా విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఒక వేళ చట్టానికి వ్యతిరేకంగా జర్నలిస్టులు తప్పు చేసినా క్షమించవద్దని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలపై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎస్పీను కలసిన వారిలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.శోభన్ బాబు, మీడియా కార్యదర్శి పుర్రె త్రినాథ్, నాయకులు వి.శ్రీనివాసరావు, చిరంజీవి కుమార్, రాం ప్రసాద్, చోడిశెట్టి సతీష్ తదితరులు ఉన్నారు.

# ఉగ్రవాదుల చర్యలకు నిరసన తెలిపిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

**– ప్రాణాంతక దాడుల్లో మృతి చెందిన వారికి అశ్రునివాళి**
**– ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రతీ భారతీయుడు ముందుకు రావాలి**
**– డాక్టర్ అడ్డాల సత్యనారాయణ**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరులకు అశ్రు నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈ వి ఎల్ నాయుడు తెలిపారు. 2019 తర్వాతలోయలో పౌరులపై లక్ష్యంగా పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. మంగళవారం మధ్యాహ్నం జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఎగువ ప్రాంతాలలోని బైసారన్ గడ్డి మైదానాల్లో పౌరులపై జరిగిన అత్యంత ప్రాణాంతక దాడుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతో సహా28మందిని ఉగ్రవాదుల బృందం చంపింది. ఉగ్రవాదముష్కరుల దాడిలో వీరమరణం పొందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు మంచివి కాదని అన్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. మృతల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అనంతరం కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ బైసరన్ ప్రాంతంలో సుమారు 28 మంది పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి చాలా హేయమైన చర్య అని, పర్యాటకులను దారుణంగా హతమార్చిన సంఘటన సభ్య సమాజానికి సిగ్గు చేటని అన్నారు. ఉగ్రవాదులు చేసిన ధోరణి యావత్ దేశం ఖండిచాల్సిన విషయం అని డా.అడ్డాల అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా ఉండాలని భగవంతుని కోరుకు ంటున్నాం అని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. తదుపరి ఉగ్రవాదం డౌన్ డౌన్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఉగ్రవాదదాడిలో మరణించిన వారికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి ఈ సందర్భంగా అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జరిగింది. ముందుగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్థాపించడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని మా తండ్రి జ్యోతుల నెహ్రూ, మా నాయకులు కార్యకర్తల సహకారంతో స్థాపించడం జరిగిందని అదేవిధంగా నియోజవర్గంలోని ఆడపిల్లలకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని ఇప్పటికే 250 ఆడపిల్లల పెళ్లిళ్లకు అందించామని ఇంకా 130 మంది ఆడపిల్లల పెళ్లిళ్ల అప్లికేషన్లు రెడీగా ఉన్నావని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో మెగా డీఎస్సీలో ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించాలని ఈ కార్యక్రమం తీసుకున్నమని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గతంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్ కోచింగ్ ఇప్పించామని అందులో 436 మంది కోచింగ్ తీసుకోగా 349 మంది క్వాలిఫై అయ్యారని ఇప్పుడు మళ్లీ మెగా డీఎస్సీ కోచింగ్ కు 193 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని 349 మంది ఈ కోచింగ్ సెంటర్ కి హాజరై ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ కోచింగ్ కు రాష్ట్రంలోనే బెస్ట్ పేకాలిటీ తీసుకురావడం జరుగుతుందని మీకు కావలసిన అన్ని వసతులతో పాటు భోజనం, టి ఏర్పాటు చేయడం జరుగుతుందని డీఎస్సీ కోచింగ్ కు జగ్గంపేట నియోజకవర్గం లోని అభ్యర్థులందరూ హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే నెహ్రూ. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని ఉద్దేశంతో భూపతిపాలెం స్కూల్ ఒక రోల్ మోడల్ గా తీసుకుని ఆరుసార్లు స్కూల్ కి వెళ్ళానని ఈరోజు 100% టెన్త్ క్లాస్ లో పాస్ అయ్యారని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కుంచె రాజా, జీనుమణి బాబు, అడబాల భాస్కరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కుర్లచిన్న బాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు, డీఎస్సీ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులకు వ్యతిరేకంగా క్యాండిల్ ర్యాలీ చేపట్టిన ధవళేశ్వరం కుటమి నాయకులు



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది.ఇందులో భాగంగా ఈ రోజు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ధవళేశ్వరం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ధవళేశ్వరం సి.ఐ టి.గణేష్ కూటమి నాయకులు అందరూ పెద్ద ఎత్తున హాజరై మృతులకు సంతాపం తెలియజేస్తూ ముష్కరుల అంతం కావాలని నినాదించారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు హేయమైన చర్య

**- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా బైసరన్, పహల్గామ్‌లో విహరిస్తున్న పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఖండించారు. ఈ చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండిస్తున్నారని అన్నారు. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు విదేశీయులతో పాటు, 28 మంది అమాయకుల ప్రాణాలను బలిగొని, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్యగా పేర్కొన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన నర హంతకులును న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఎల్లప్పుడూ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎంపీపీ గొల్లపల్లి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** పెద్దనాపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజవర్గ ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజాకు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తెలియజేయడం జరిగిందని వెంటనే ఆమె నిధులు మంజూరు చేయడంజరిగిందన్నారు. గ్రామంలో గుబ్బాలమ్మ తల్లి గుడికి ప్రహారి గోడ నిర్మాణానికి 5లక్షలు, అసంపూర్తిగా ఉన్న సత్తమ్మ తల్లి గుడి నిర్మాణానికి రెండులక్షల రూపాయలు, హరిజన పేటలో 33 కెవి లైన్ మార్పు, పేదల కాలనీలో గ్రావెల్ రోడ్లు, నూతన స్తంభాల ఏర్పాటు అలాగే 10 లక్షల రూపాయలతో బరియల్ గ్రౌండ్ సుబ్రహ్మణ్య మరమ్మతులు చేయుటకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని వీధులలో గల చిన్న ట్యాంకులు, పైప్లైన్లు మరమ్మతుల కార్యక్రమం త్వరలోనే చేపడుతామని ఎంపీపీ గ్రామస్తులకు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ భవనాలను, గ్రామాలలో రెండు అంగన్వాడి కేంద్రాలు అసంపూర్ణంగా ఉన్నాయని భవనాలు పూర్తి చేసేందుకు ఒక్కొక్క భవనానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 33 లక్షలతో గ్రామాలలో సిసి రోడ్లు వేయడం జరిగిందని మరో 30 లక్షలు రూపాయలు రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఒక కోటి 35 లక్షల రూపాయలతో వెచ్చించి ఆది ఆంధ్ర కాలనీ నుండి చిన్నింపేట వరకు బీటీ రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. అభివృద్ధికి ఐదు సంవత్సరాల దూరంలో మనం ఉంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామానికి ఎమ్మెల్యే సత్య ప్రభ సహకారంతో అనేక నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇవన్నీ కూడా మండల ప్రజా పరిషత్, పంచాయతీ నిధులు, ఎమ్మెల్యే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సూర్యనారాయణ పంచాయతీ రాజ్ ఎఈ, ఎలక్ట్రికల్ ఎఈ గోదావరి సూర్యనారాయణ, టిడిపి నాయకుడు సుంకర సత్తిబాబు, ప్రభుత్వ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ పాలకవర్గ సభ్యులుపాల్గొన్నారు.

## పెద్దాపురం మున్సిపల్ అధికారులు తీరుపై మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు ఆగ్రహం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం మున్సిపల్ ఆర్డి నాగ నరసింహారావు ఆకస్మిక తనిఖీ చేశారు ఆయా విభాగాల ముఖ్య అధికారులతో సమీక్ష అనంతరం పెద్దాపురం పట్టణంలో పలు వార్డుల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు మున్సిపల్ కార్యాలయం అతి సమీపంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి వెనక రోడ్డులో రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ చెత్త ఆ స్తవ్యస్తంగా పడి ఉండడాన్ని రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు గమనించి కమిషనర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ పైఆగ్రహం వ్యక్తం చేశారు. సానిటరీ ఇన్స్పెక్టర్‌ని ఈ రూట్ తెలుసా మీకు అని ఆర్డి ప్రశ్నించగా నేనెప్పుడూ రాలేదు సార్ అని బదులిచ్చారు. కనీసం నడిచి వెళ్లే దారిలో కూడా పర్యటించకపోవడం ఏంటని ఆయన సానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు సానిటరీ సిబ్బంది చెత్త ఎత్తడం లేదని లైట్లు లేవని ఆర్డీకి పిర్యాదు చేశారు. స్థానికులు వీధిలైట్ల నిర్వహణ శానిటేషన్ నిర్వహణపై ఆర్డీకి ఫిర్యాదు చేయడంతో ఏ టైంలో మేజర్ డ్రైన్లో కనీసం పూడికలు తీయకపోవడంపై ఆర్డి కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే శానిటేషన్ మెరుగుపరచడంతో పాటు , వీధిలైట్లు అణుకువ లేని ప్రాంతాల్లో చిమ్మ చీకటిగా ఉన్న ఏరియాలో సోలార్ విద్యుత్తులైట్లను అమర్చాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు అధికారులను ఆదేశిం చారు ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి, శా నిటరీ ఇన్స్పెక్టర్, ఆదినారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ వేతనదారులను భీమా పథకంలో నమోదు చేయాలి- ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ ఉపాధి హామీ పథకం, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన జీవిత, ప్రమాద భీమా పథకంలో అందరూ ఫీల్డ్ అసిస్టెంట్‌లు నమోదు చేసుకుని ఆక్టివ్ వేజ్ సీకర్‌లు అందరూ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వల్ప మొత్తం రూ.20, రూ.436 రూపాయలకు ప్రమాద సహజ మరణానికి రూ.2 లక్షలు క్లెయిమ్ వచ్చే ఈ పథకం ద్వారా భద్రత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏపిఓ రాజా మణి, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లు వారి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వారి నెల వేతనం రూ.26,000లకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

## పాదగయా క్షేత్రాన్ని దర్శించుకున్న దేవదాయ ఏడిసి దంపతులు

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** దేవదాయ శాఖ అడిషనల్ కమీషనర్ టి. చంద్రకుమార్ దంపతులు బుధవారం బాధకయ్య క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మరియు వేదపండితులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్ల దర్శనం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అనంతరం, దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్... వారికి శేష వస్త్రాలు, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపకమీషనర్ డి.ఎల్.వి. రమేష్ బాబు, సహాయ కమీషనర్ కుర్రాకుల శ్రీనివాస్, కాకినాడ జిల్లా డి.ఇ.ఓ ఈ. వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్‌గా 550 మార్కులతో ఏపీఆర్ విద్యార్థిని సబిత

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 10వ తరగతి ఫలితాల్లోరాజవొమ్మంగి మండల టాపర్ గా ఏపీ గురుకుల పాఠశాలకు చెందిన కుడుములు సబిత 550 మార్కులతో మండల్ టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ పాఠశాల చెందిన భార్గవ్ శ్రీ హృషికేష్ 547 మార్కులు సాధించాడు. ఏపీ గురుకుల బాలికల పాఠశాలకు చెంది 80 మంది విద్యార్థులు కుగాను 80 మంది ఉత్తీర్ణులై 100% రిజల్ట్ సాధించినట్లు ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. మండలానికి,పాఠశాలకు ప్రథమ స్థానంలో సబిత 550 మార్కులు, పాఠశాలకు ద్వితీయ స్థానంలో చింతల రాజేశ్వరి 545, సోముల సత్యవేణి 530 మార్కులు సాధించారన్నారు. ఫస్ట్ క్లాస్ 77 మంది, సెకండ్ క్లాస్ ఇద్దరు, థర్డ్ క్లాస్‌లో ఒకరు పాస్ అయినట్లు సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, అభినందించారు. అలానే జడ్డంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో 23 మంది విద్యార్థులుకు గాను 22 మంది ఉత్తీర్ణులై 98% సాధించినట్లు పాఠశాల హెచ్ఎం శైలజ తెలిపారు. 520, 515 మార్కులతో విద్యార్థులు పాఠశాలలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అలానే సింగంపల్లిఆశ్రమ పాఠశాల నుండి 63 కి 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90% సాధించినట్లు ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరి తెలిపారు. కరిష్మా బ్లెస్సి 534, శ్రీ మహాలక్ష్మి, కావ్య శ్రీ, మరో విద్యార్థిని500 మార్కులు సాధించారన్నారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్దులు 97 మంది పరీక్షకు హాజరు కాగా90 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎన్ .భార్గవ్ శ్రీ హృషీకేష్ 547 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచాడు. కె వరుణ్ సందీప్ 545. వై గుణ శేఖర్ దుర్గాప్రసాద్ 543. మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారిలో ఉన్నారు. 93 శాతం మంది ఉత్తీర్ణత చెందినట్లు హెచ్ ఎం డి వి గోపాల కృష్ణ తెలిపారు.

# పదో తరగతి ఫలితాలపై ఆదిత్య విద్యార్థుల తల్లిదండ్రుల హర్షాతిరేకం





కాకినాడ,మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా బుధవారం పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలైన తరుణంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదిత్య పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. తమ పిల్లలు ఘనవిజయం సాధించడానికి తగిన తర్ఫీదును అందించిన ఉపాధ్యాయ సిబ్బందికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెల్పుకోవడానికి సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులు తమ పిల్లలతో కలసి వచ్చారు. రికార్డు స్థాయిలో అత్యధికంగా 596 మార్కులను సాధించిన ఎ.వి.వి. సత్యసూర్య తేజ మరియు బన్వాత్ మహిత్ నాయక్ తల్లిదండ్రుల యొక్క ఆనందానికి అవధులు లేవు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు అత్యధిక మార్కులు మరియు అధిక ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని అందుకు ఆదిత్య ప్రత్యేక ప్రణాళిక ఎంతగానో తోడ్పడిందని అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి శృతిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో చదువుతున్న 53 మంది విద్యార్థులు 590పైగా మార్కులు సాధించారన్నారు.

అలాగే 465 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు పొందారన్నారు. ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే అత్యుత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారి ఆశయం నెరవేరాలని అభిలాషిస్తూ వారిని మరియు ఇతర విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు.

# పది ఫలితాల్లో వివేకానంద ప్రభంజనం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థ 2025 పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిందని సంస్థ ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ డా.ఒమ్మి రఘురామ్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈరోజు వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 500 మార్కులు పైబడి ఇద్దరు విద్యార్థులు, 400 మార్కులు పైబడి 11 మంది విద్యార్థులు, 300 పైబడి 17 మంది విద్యార్థులు సాధించారని తెలియజేశారు, నామాల దారికా సిద్ధి 555 మార్కులతో స్కూల్ ఫస్ట్‌గా నిలిచారన్నారు. సెకండ్ ప్లేస్‌లో 510 మార్కులతో ఆవాల దేవీ శ్రీ నిలిచారన్నారు మూడవ ప్లేస్‌లో 492మార్కులతో గంధం సాత్విక నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటుగా, సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు సాధించడం వివేకానంద కృషి చేస్తుందన్నారు. అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. పిల్లలను తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# గ్రీవెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్.ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి భరత్ అపూర్వ ఐటీడీఏలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవారం 146 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 67 దరఖాస్తులు, భూ సమస్యలకు సంబంధించిన 10 దరఖాస్తులు, జీవన ఉపాధికి ఒక దరఖాస్తు, స్కూల్ అడ్మిషన్ కొరకు ఐదు దరఖాస్తులు, ఇతరులు 63 దరఖాస్తులు రావడం జరిగిందని అదేవిధంగా వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బాలకృష్ణ, చంద్రశేఖర్, నరసయ్య, వెంకటేశ్వరరావు, నాగమణి, లక్ష్మీపతి, ఏపీవో జనరల్ జనార్ధనరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం. రుక్మాండయ్య, ఎడియం & హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, వెలుగు ఎపిడి దేగలయ్య, సివిల్ సప్లై ఏయంఓ విజయ భాస్కర్, తాసిల్దార్ యస్.చిరంజీవి, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారాపై దాడులు...మహిళ అరెస్టు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ నార్త్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల సామర్లకోట మండలం, పంద్రవాడ గ్రామం నందు బుధవారం జరిపిన దాడులలో 10 లీటర్ల నాటుసారాతో గెద్దాడ రాఘవ అనే మహిళ పట్టుబడింది. ఆమెను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ దాడులలో ఎస్సై ఎం.వి.వి.బి. కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడవ అడిషనల్ జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** నూతనంగా నియమితులైన మూడవ అడిషనల్ జిల్లా జడ్జి జస్టిస్ జి.ఆనందినిని బుధవారం కాకినాడ కోర్టు కాంప్లెక్స్‌లో ఆమె కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మూడవ అడిషనల్ జిల్లా జడ్జి జస్టిస్ జి.ఆనందినితో జిల్లాలకు సంబంధించిన పలు విషయాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ చర్చించారు. కార్యక్రమంలో కాకినాడ పట్టణ తహసీల్దార్ వి.జితేంద్ర, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- మున్సిపల్ ఆర్డీ నాగ రాజారావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వేసవి దృష్ట్యా పురపాలక సంఘాలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా త్రాగునీటి సరఫరాపై మున్సిపల్ కమీషనర్‌లు, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ఆర్‌జెడి సిహెచ్.నాగ నరసింహారావు పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా పరిధిలో గల పెద్దాపురం, సామర్ల కోట, తుని, పిఠాపురం, గొల్లప్రోలు, ఏలేశ్వరం, ఆరు పురపాలక సంఘాలకు సంబంధించి మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికార్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆయన సూచించారు. ఇంటి పన్నులు, వాటర్ టాక్స్‌పై ఎప్పటికప్పుడు రెవెన్యూ సిబ్బంది లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు కె.వి.పద్మావతి, శ్రీవిద్య, సత్యనారాయణ, పలువురు మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ డిఇ ప్రకాశరావు, ఆర్వో చంద్రశేఖరం, ఏఇలు జీవకృష్ణ ప్రసాద్, ఉమ మహేశ్వరి, జాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంగాధ రరావు, సచివాలయ అడ్మిన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డి పురపాలక సంఘాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి, సిబ్బందికి జారీ చేశారు.

## పెద్దాపురం భవితలో 9మంది పదవ తరగతిలో ఉత్తీర్ణత

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం భవిత కేంద్రం ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులు 20 మంది పరీక్షలకు హాజరు కాగా, వారిలో 9మంది ఉత్తీర్ణత సాధించారని, భవిత సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్ర సాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఇద్దరు పరీక్షలకు హాజరు కాలేదని, 9మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేదని, ఆయన తెలిపారు. అలాగే ఉత్తీర్ణత సాధించిన 9 మంది విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బి.ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి. ఫలితాలలోనూ 'శ్రీ అగస్త్య' జోరు












**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో అటు పాఠశాల విద్యలోను ఇటు కళాశాల విద్యలోను గత మూడు సంవత్సరాలుగా తనకంటూ ప్రత్యేకత చాటుకుంటున్న కాకినాడ శ్రీఅగస్త్య విద్యాసంస్థలు పదవ తరగతి ఫలితాలలోను తన జోరును కొనసాగించింది. బుధవారం విడుదలైన ఎస్ఎస్సిఫలితాలలోఉత్తమప్రతిభకనబర్చినవిద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శాంతినగర్‌లోని శ్రీ అగస్త్య విశ్వక్ క్యాంపస్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 591 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన ఇ.శ్రీ అక్షర, ఆర్.మాన్విత, 590 మార్కులు సాధించిన బి.మోక్ష శ్రీసాయి లను శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఛైర్మన్ దొడ్డిపట్లనాగేశ్వరరావు (డిఎన్ఆర్) ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల నుండి ఎస్ఎస్సి పరీక్షలు విద్యార్థులలో ముగ్గురు 590 మార్కులకు పైగా సాధించగా, 13మంది 580 మార్కులకు పైగాను, 31మంది 570 మార్కులకు పైగాను, 64మంది 550 మార్కులకు పైగాను, 92మంది 500మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు. అలాగే మ్యాథ్స్ సబ్జెక్ట్ 17మందికి 100మార్కులు చొప్పున, సోషల్లో 12మందికి, తెలుగులో 10మందికి,సైన్స్లో ఏడుగురికి, హిందీలో ఒకరికి 100 మార్కులు చొప్పున వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 590 మార్కులకు పైగా సాధించిన ముగ్గురు విద్యార్థినులకు తమ విద్యాసంస్థల తరపున నగదు బహుమతిని ప్రకటించారు. అలాగే సోషల్ 90 మార్కులకు పైగా అత్యధిక సంఖ్యలో 95 మందికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేసి సంబంధిత ఉపాధ్యాయునికి నగదు బహుమతిని ఇస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మాట్లాడుతూఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రణాళికా బద్దంగా అందిస్తున్న విద్యాబోధన వలన ఈ ఫలితాలను సాధించినట్లు తెలియజేశారు. ఎస్ఎస్సి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారకులైన అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి ఛైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల శ్రీపల్లవి, జోనల్ ప్రిన్సిపాల్ సురేష్, ప్రిన్సిపాల్ రాజశేఖర్,వైస్‌ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సుధీర్, శ్రీనుబాబు, శివరామకృష్ణ, లోవరాజు, పద్మజ, విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాది దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రవాది దాడిని ఖండిస్తూ మృతులకు నివాళిగా బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.భారతీయ జనతాపార్టీరంపచోడవరం నియోజక వర్గంనాయకులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు, బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. జమ్ము కాశ్మీర్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపివారి మృతికి కారకులు కావడం దారుణమన్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచి సాయపడాలని బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు.మరోసారి ఇటువంటిదారుణ ఘటనలు జరగకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు), జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సోళ్ల బొజ్జిరెడ్డి, కన్వీనర్ వీక బుల్లి కొండలదొర, కారు లక్ష్మి, కుంజం వెంకటేశ్వర్లు, పుట్టపల్లి చిన్న లీలమ్మ, మేర శెట్టి సూర్యచంద్ర, నర్మల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పింజర్ల నాగ వీరభద్రరావు, ఎస్ఎస్ఎఫ్ నాయకులు గుడ్ల అంక శ్రీనివాస్‌రెడ్డి,అన్నంరెడ్డి కృష్ణకిషోర్,నల్లమిల్లి రామారెడ్డి, బి.ఎల్.బి .గుప్తా,ఆదిరెడ్డి,సారపువీరప్రతాప్ దొర తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మారుతీ నగర్‌లో అగ్ని ప్రమాదానికి గురై ఇళ్లు కోల్పోయిన అడపా ప్రసాద్ మరియు తిరపాతిరావు కుటుంబ సభ్యులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేశారు. అన్ని విధాల అండగా ఉండి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. భాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశించారు.

# భవిష్యత్తు అవసరాలకు ఇసుక నిల్వలు భద్రపరచాలి

**- కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఋతుపవనాల సీజన్ వర్షాకాలంలో భవన నిర్మాణ రంగ అవసరాలకు సరిపడా ఇసుక నిల్వలను స్టాక్ యార్డులలో భద్రపరచాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా కమిటీ ప్రతిపాదించిన పలు అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రహదారులకు దగ్గరగా ఉన్న ఇసుక రీచులలో స్టాక్ యార్డ్‌లను నిర్వహించి ఇసుక నిల్వలు చేయాలని ఆదేశించారు. రావులపాలెం స్టాక్ యార్డ్లో 1,10,000 మెట్రిక్ టన్నుల ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన గోపాలపురం, జొన్నాడ, అమలాపురం స్టాక్ పాయింట్లో కూడా గరిష్టంగా ఇసుక నిల్వలు చేయాలన్నారు. స్టాక్ పాయింట్లు ఆవాసాల మధ్య కాకుండా సంబంధిత తాసిల్దార్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందుతూ స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఇటీవల కొత్తపేట మండలంలో ప్రతిపాదిత ఐదు సెమీమెకనైజ్డ్ రీచులకు నిర్వహణకు సంబంధించి టర్నోవర్ నెట్వర్క్ ఇసుక తవ్వకాలు నిర్వహణ కొరకు తుది నివేదిక నేటి సాయంత్రానికి రూపొందించిన ఎడల గురువారం ఏజెన్సీని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కపిలేశ్వరపురం మండలంలో పట్టా భూములలో ఇసుక సేకరణ కొరకు ఆరు రీచులకు గాను నాలుగు రీచ్ లకు పర్యావరణ అనుమతులు వచ్చేయన్నారు. వీటి తవ్వకాలకు త్వరలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, గోదావరి హెడ్ వర్క్స్ ఈఈ కాశీ విశ్వేశ్వరరావు, భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్.వంశీధర్ రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిశంకరరావు,డిపిఓ శాంతిలక్ష్మి ఆర్టీవో డి.శ్రీనివాసరావు, జిఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ సువిజయ్,రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం పెద్ద కొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పల్లాల సోమిరెడ్డి కుటుంబాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మాజీ శాసనసభ్యులు చిన్నంబాబు రమేష్ బుధవారం పరామర్శించారు.మాజీ సర్పంచ్ పల్లాల సోమిరెడ్డి కుమారుడు పల్లాల బాబూరావురెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది.ఈవిషయం తెలుసుకుని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ వారి స్వగ్రామం పెద్దకొండలోని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించారు. మరణించిన బాబురావు రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడబాల బాపిరాజు, పండా చెల్లన్న దొర, రవిబాబు, కె.కొండబాబు, జొజ్జిరెడ్డి, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి జడ్‌పిహెచ్ఎస్+బాలికల కళాశాల నందు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప బుధవారం పాఠశాలఆవరణలో అభినందించి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు ఉత్తమ క్రమ శిక్షణను ఆలవరిచే విధంగా బోధన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రతీఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత భవిష్యత్‌కు అడుగులు వేసుకోవాలని ఆయన సూచించారు. దీనిలో భాగంగా పడాల వీరదుర్గలక్ష్మీ, బర్రే మౌనిక, బీడిల రోసిలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అభినందించడం జరిగింది. అనంతరం ప్రథమ సంవత్సరంలో ఫిజిక్స్ 60కి 60 సాధించిన పడాల వీరదుర్గలక్ష్మీకి ఫిజిక్స్ ఉపాధ్యాయులు తోట దుంగబాబు సహకారంతో ఎమ్మెల్యే రాజప్ప చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు కొత్తెం కోటి, టిడిపి నాయకులు రేలంగి బుజ్జి, రేలంగి వెంకట్రావు, కొమ్మిరెడ్డి బుజ్జి, సర్పంచ్‌లు మొయిళ్ళ కృష్ణమూర్తి, తోట రామకృష్ణ, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, తుమ్మల నాని,పలానిసత్తి బాబు, బండిరాజా,ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీవల్లి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 2025 ఎస్ఎస్ సి ఫలితాల్లో భాష్యం విద్యార్థుల హవా



**జగ్గంపేట, మేజర్‌న్యూస్:**స్థానిక రావులమ్మ తల్లి గుడివద్దగుంటూరు వారిచే నడపబడుచున్న భాష్యం స్కూల్ నందు పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోవ తరగతి ఫలితాల్లో స్థానిక భాష్యం స్కూల్ విద్యా ర్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని ముఖ్యంగా వాసిరెడ్డి హర్షిని 590 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానంలో నిలవగా, ఒబ్బిన్ని మోహన మేఘన చంద్రిక 585 మార్కులు అలాగే అబ్బిరెడ్డి నాగ లలిత 585 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. 580 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 7గురు, కానీ 550 మార్కులు సాధించిన విద్యార్థులు 31 మంది, 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 51 మంది ఉన్నారు.

అలాగే 2025 పదో తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు అందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధిం చారు. ఇంతటి ఘనవిజయం సాధించిన భాష్యం విద్యార్థులందరికీ భాష్యం ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అలాగే వైస్ ఛైర్మన్ హనుమం తరావు, ఎండి సాకేత్ రామ్ అలాగే జోనల్ ఇంచార్జ్ వి.గోవింద రాజు స్కూల్ ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ చాంప్స్ ప్రిన్సిపాల్ మేడం కె.వాణి ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.